రేఖాదృశ్యం



మాఊరికి పాతికం రెండు వైపుల్ల. ఆరెండు వైపుల్ల ప్రయాణాలేసినంత శ్రమా, బడలికా, నట్టి ఢాంక.

చుట్టూ తాటిచెట్లూ, ఈతచెట్లూ, ముళ్ల పొదలూ, గడ్డి గుబురులూ. ఎటిపడిగా ఉన్న ఆ ఢాంక కేవలం కాలిజనం కోసమే ఉద్దేశించినట్లుగా ఉండడంలో ఆశ్చర్యంలేదు. ఎతుపున దాపోకలతో, అల్లతాటిలో పరి అధ్వాన్నంగా తయారైనా—ఎప్పటికీ ఎంత మీద దోపుడాటిలాంటి ఇద్దే లేదు.

మరీ తుమ్మగుంట దగ్గర ఆ ఢాంక పరిస్థితి చెప్పనక్కర్లేదు.

ఒ సురుక్కాలవ ఉత్తరదిశగా ప్రవహిస్తూ, పాటాత్తుగా మలుపు తిరిగి—ఆఢాంక ఢాంకపైకి దక్షిణదిశకు వెళ్లింది. అక్కడ బల్లి చెప్పిన్ని వేలతో పట్టుకోవిడే ఏ మాదుపుడూ నడవలేదు.

ఒక రోజు ఆ ఆపస్మ్ వాకు పట్టింది. ఏదో పనిమీద మావూరొచ్చి, పాతికలోవున్న మా మేనమామను చూడటానికి జయలుదేరాను. ఆ తుమ్మగుంట దగ్గర వా వైట్ టెర్రిస్ స్టాయిలు మోకాళ్లవరకు బురద మరకల్తో పులుముకొంది.

మామేనమామ మీద కోపోద్రేకాలు తాట ప్రమాణాన లేదాయి. ఎందుకంటే—ఆ ఢాంక పాతికం పాతికేరలో ఉంది. పాతికంకు మామేన మామా ప్రెసిడెంటు. అక్కడ ఒ చిన్న పంతెన కట్టించాల్సిన బాధ్యత ఆయనపైన లేదా?

—పాతికం పంచాయతీలోర్డు ప్రెసిడెంటు పట్టాభిరామయ్యంటే ఆ ప్రాంతాల్లో పాపలా ఎందాపురువు ప్రతిష్ఠలున్నాయి. 'ప్రజాసేవే పరమాత్మునిసేవ' అన్నదే ఆయన నినాదం. పదిహేను జనాభాగల ఆ పంచాయతీరాజ్యానికి ఆయన తెల్లకిరీటంగల చక్రవర్తి. ఆగస్టు 1942ఉద్యమంలో ఏడు రోజులపాటుజైల్లో ఉన్నాడు. తత్ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చాక ఫ్యూను నన్బు ద్వారం దగ్గర నిలవేసి, 'ఆయుధ నిరోధాలు ఆగిండి' అంటూ ఆజ్ఞను జారీ చేశాను. నోటమాటలేక నిలబడ్డాడు. నిలబడి నట్లే నిలబడి గోడకు చెవి ఆనించాడు.

"ఏమయ్యా, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరూ! తుమ్మగుంట పంతెన్లకు యే సొమ్ము రిపేర్లు కింద రెండొందలకుబిల్లు తయారుచేశావా?" అన్నాడు మా ప్రెసిడెంటు మేనమామ.

"లేదండి!" అన్నాడు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

"ఏం? అమావాస్య అడ్డొచ్చిందా?"

"కాదండి! మొన్న పనికట్టుకు అక్కడకు వెళ్లొచ్చానండి. అక్కడనలు పంతెనే లేదండి. మోకాళ్లలోతు ముళుక్కాలవ పీల్చేస్తాయండి. దానికైన రిపేరు ఖర్చులకు బిల్లు ఎంతకయా రుచేసేది?"

ప్రెసిడెంటు పట్టాభిరామయ్య పెద్ద పెట్టున నవ్వాడు. ఆ నవ్వుకు కొత్తగా కట్టించిన ఆ భవనమంతా ప్రతిధ్వనించింది. ఆ ప్రతిధ్వనిలో ప్రజాస్వామ్యపు పట్టణం సన్నగా నెత్రలు విచ్చింది.

"పిచ్చి ఆఫీసరూ! ఇది ప్రజాస్వామ్యం. ప్రజల ప్రతినిధి చెప్పినట్టు చేయడమే నీ కర్తవ్యం. నీ ఉద్యోగ ధర్మం కూడా అదే. ఆరేళ్ల క్రితం ఆ పంతెన నిర్మాణం జరిగినట్టు ఇంజనీర్లు సర్టిఫై చేశారు. పదిహేనువేల రూపాయలు దాని వ్యయం క్రింది ప్రభుత్వం వారి ఖాతాలో ఖర్చు వ్రాసిఉంది. మూడేళ్లనుంచి ఏటా ఆ పంతెన రిపేర్లు కింద రెండొందలు చొప్పున ధర్మపద్దు మన ఖాతాల్లో పడుతూనే ఉంది. ఇప్పుడు అక్కడ అసలు పంతెనే లేదంటే నిన్నపిచ్చివాడికింద కడుతుంది ప్రభుత్వం. జాగ్రత్త. నేచెప్పినట్టు చేయి. రేపో నీ పాయ్యిమీద కుండఎక్కుతుంది." అన్నాడు ప్రెసిడెంటు పట్టాభిరామయ్యగంభీరోపన్యాసధోరణిలో.

"యస్సార్" అన్నాడు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

రెండు అరిచేతుల్తో చెవులకు అడ్డం పెట్టుకుని, "శివశివా!" అనుకొన్నానుమనసు స్సులో.

తుమ్మగుంట దగ్గర ఢాంక మరీపాడైంది. రైతులూ, కాలినడక దారుల్లా నానా ఇబ్బంది పడుతున్నారు. అక్కడ పంతెన కట్టించు మామయ్యా ప్రజాసేకర్యాల్ని మన్నించడం కంటే ప్రజాప్రతినిధుల నిధి, కర్తవ్యము, బాధ్యతా మరే ఎమున్నాయి?" అని మామేన మామకు వెబుదామని ఆదరాబాదరా వచ్చి నా ఉత్సాహమంతా నీటిలోపడ్డ ఉప్పుగడ్డలా నిరుకరిపోయింది.

తాళ్లూరి నాగేశ్వరరావు

కూరాడలో లుటీవల నిర్మించబడిన సుబ్రహ్మణ్యేశ్వర ఆలయంలో శ్రీవల్లీ, దేవసేనాసమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి విగ్రహం.

కూరాడ సుబ్రహ్మణ్యేశ్వరాలయం

దక్షిణ భారతదేశం దేవాలయములకు పుట్టినిల్లు. రాజాధిరాజులు ఎంతమందో భారతదేశంలో దేవాలయ కట్టడములు, విగ్రహప్రతిష్ఠలు ఏర్పాటుచేసి, తద్వారా శిల్పకళ, వైజ్ఞానిక కళలను ప్రోత్సహించారు. క్రీ. శ. 500 నుండి 1,600 వరకు అటు నుంచి చారితాత్మక ఆలయములు దక్షిణ భారతదేశంలో ఎన్నో వెలసినవి. మధుర, రామేశ్వర ఆలయాలు ఇందుకు సాక్షి. అలాంటి ఆలయనిర్మాతలు, పోషకులు, నాటికీ, నేటికీ అసలే లేకపోలేదు. కళాపోషకులు, శిల్పకళా పోషకులు యీనాడు ఏ బహుకొద్దిమంది మాత్రమో వ్రేళ్ళపై లెక్కపెట్టుటకు వీలుగా ఉన్నారు. అందుకు తార్కాణం లా మధ్య గుడివాడ తాలూకా, కూరాడ గ్రామంలో శ్రీ కూరాడ రామచంద్రరావు గారిచే నిర్మించబడిన శ్రీవల్లీ దేవసేనానీ సమేత సుబ్రహ్మణ్యస్వామివారి దేవాలయమే సాక్షి. శంకర జయంతి రోజున, అనగా ది 2—5—1968 న శ్రీ శ్రీ శ్రీ కంచి కామకోటి వారి ఆధ్వర్యమునన, శ్రీ శ్రీ శ్రీ శ్రీ సీతారామయతీంద్రులవారి యాజమాన్యమున లోకకళ్యాణ నిమిత్తం, విగ్రహ ప్రతిష్ఠ జరిగినది. నిత్య, ధూప, దీప నైవేద్యములు యథావిధిగా జరుగుచున్నవి. ప్రతిసంవత్సరం మార్గశిరబహుళ షష్ఠి [పెద సుబ్బరాయుడు షష్ఠి రోజున] శ్రీ సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణ మహోత్సవములు జరుగును. ఆలయం భూమట్టంనుండి 25 అడుగులు మాత్రం ఎత్తు. ధ్వజస్తంభంఎత్తు 26½ అడుగులు ఆలయానికి వారం 12అ.ల.ఇంటవాలు ధ్వజ స్తంభం మొదట్లో అమర్చ బడినవి. దేవాలయశిల్పి ముప్పిరిశెట్టి పాపారావు. ఈ దేవాలయశిఖర, విగ్రహప్రతిష్ఠకులు కూరాడ రామచంద్రరావు, వీరి గృహిణి సీతారామమ్మ గారు. సీతారామమ్మగారు ఈమధ్యనే స్వర్గస్థులైనారు. ఈ పుణ్యదంపతులు 1966 సం. లో శ్రీరామేశ్వర దేవస్థానమందలి శ్రీరామలింగేశ్వరస్వామివారి మొట్టమొదటి ప్రదక్షిణలో, నర్మదనది నుంచి తీసికొని రాబడిన బాణము ప్రతిష్ఠగావించి, దీప, ధూప, నైవేద్యములకొరకు ఏర్పాటు గావించినారు.

ఆర్. ఎన్. సి.

జేఆర్. హెచ్. స్కూలు డెవలప్‌మెంటు ఫండు లాటరి

రెండవ డ్రా 15—2—70

మొదటి బహుమతి రు. 1,00,000/-

మరియు ఇతర బహుమతులు

10 ప్రత్యేక 1వ బహుమతులు వది పీటీస్‌లో

100 ప్రత్యేక 2వ బహుమతులు వది పీటీస్‌లో

200 ప్రత్యేక 3వ బహుమతులు వది పీటీస్‌లో

మొత్తం బహుమతులు 313

ఒక్కొక టిక్కెటు రు 1— పోస్టుద్వారా రు 1—25

20 టిక్కెట్ల పుస్తకము రు 15 —

100 టిక్కెట్ల పుస్తకము రు 70 —

500 టిక్కెట్ల పుస్తకము రు 325 —

మా లోకల్ ఏజంట్లను కలుసుకొనండి. లేదా వెరుగా మాకు వ్రాయండి!

ఆనరరీ సెక్రటరి.

ఆర్.ఎన్. సి. జూనియర్ హైస్కూలు డెవలప్‌మెంటు ఫండ్ లాటరి,
25, గ్రే స్ట్రీట్, కలకత్తా—5. ఫోన్: 557601

పుస్తక పరిచయం

(6 వ పేజీ తరువాయి)

ప్రసిద్ధ కన్నడకవి శ్రీ పు—తి—నరసింహాచార్ రచించిన గేయనాటకం "అహల్లే"ను గురించి శ్రీ రా. అ. జయంత గారు వ్రాసిన విమర్శ ఎంతో బాగుంది. ఆ కన్నడకవి అహల్య కథలో చేసిన మార్పులు చాల సమంజసంగానూ—అహల్య శీలాన్ని సమర్థించేదిగాను ఉన్నాయి. ఈ గేయనాటకాన్ని తెలుగులోకి అనువదించ చేసి సాహిత్య సమితివారే ప్రకటిస్తే, తెలుగు సాహిత్యానికి ఒక మంచి భృత్య కావ్యాన్ని అందించిన వారౌతారు.

బాణుని కవితా సిద్ధాంతాన్ని గురించి శ్రీ కె.యస్. రామమూర్తిగారు వ్రాసినది చాలదు. వ్రాసినంతవరకు బాగుగనే ఉన్నది. బాణోచ్ఛిష్టం జగత్" అనే ఆర్యోక్తికి తగినట్లు వీరు ఇంకా తమ వ్యాసాన్ని విపులీకరించాలి.

మొత్తముమీద ఈ సంకలన గ్రంథములోని వ్యాసములన్నీ ఎంతో కృషి చేసి వ్రాసినవిగాను పఠితకు సాహిత్యాభి రుచులను పెంపొందించేవిగాను ఉన్నవనుటలో సందేహంలేదు.

ఈ విధంగా తెలుగు సాహిత్యంలో విమర్శక వ్యాసాలను ఇప్పటికి రెండు సంపుటాలుగా ప్రకటించిన తిరుపతి సాహిత్య సమితివారు అభినందనీయులు.

"మహావాది"

పర్జన్యము

(రెండవ భాగము)

శ్రీ సురగాలి తిమోతి జ్ఞానానందము, మూల్యం: రు. 1—50, ప్రతులకు: ఎస్. టి. జ్ఞానానందము, తెలుగు పండితులు, మెక్లారిన్ హైస్కూలు, కాకినాడ.

'పర్జన్యము' మొదటి భాగం డాక్టర్ సంజీవరెడ్డి గారి కంకితము. ఈ రెండవ భాగము డాక్టర్ త్రిపురనేని వేంకటేశ్వర రావుగారి కంకితము.

అంకితం ఎవరికిచ్చినా, కావ్యమంతా భగవంతునికే నివేదింపబడింది.

"తొలి విజ్ఞప్తిని స్వీకరించి భగవంతుడు దేడుసంవత్సరమ్ములపాటేమియు చెప్పలేదు". అందుకై వందురుతున్న కవికి స్వప్నములో కనిపించి కరుణా కటాక్షం ప్రసరింప జేయగానే "అక్కసింద్రుడు — ధైర్యము చిక్కబూని" ఈ మరి విజ్ఞప్తి చేసుకొంటున్నాడు.

"ఇతడు సత్కవిప్రవరుడు. జాతి నేడు బహు భంగుల నల్పినవాడు" "చెరకున్ జనినట్టి పవిత్రమూర్తి అనాడు సమస్తమున్ విడిచినాడు" ఇత్యాదులు కవి తనను గూర్చి తాను చెప్పుకొన్న పరిచయవాక్యాలు.

ఈ 'పర్జన్యము' ఈనాటి సాంఘిక రాజకీయ పరిస్థితులకు ఒకరకం దర్పణంవంటిది. ఇందులో కవిగారి నిరాశా నిస్పృహాలు అడుగడుగునా గోచరిస్తాయి. తత్ఫలించి పద్య భాగాలు తిలకించండి:

"దుర్హృదయుడిహంబడుదొంగలెక్కలు వ్రాసి ప్రభుత కనులు గప్పి చైచి, ప్రజల మోసగించి, గాంధిముని యన్న శిష్యుగా తిరుగు, ప్రజకు చీడ పురుగు —తండ్రీ"

"అదిగో! బమూల గప్పుట్టు ఎట్టి నేడ వట్టి దద్దిమ్మ కట్టించె సభువ ... "

"నీతిధామ యదిగో సెప్రూ ఫాన్సీషాపు, అదిగో! బోను లాడ్జి, అది పకోటు వర్ధిల్లాయి సంత, పంకాటపై పంక నెవని పేరు పెట్టు దేమొ? వీడు"

"నీ పేరన్ గుడిగట్టినా డితడు తండ్రీ.. ఈ పాపిష్ఠికి ధర్మఘన్ మనసు లేనేలేదు' కావచ్చు. గుడి కట్టినవాడూ ఒడి కట్టిన వాడూ ఒకటే నంటారు. కాని తనపేర గుడి కట్టిన వాణ్ణి కూడా ఆదరించకపోతే ఆ తండ్రిని అటుకొనే బిడ్డలు మాత్రం ఉండవద్దా?

"లోకమంత నీది నీ కనుసన్నలో నెడలుచుందు నీకు నెడుగు లేదు, నీవు తలచుకొన్న నీ వసుంధర కెల్ల ప్రేమ్పూ అ బువ్వ పెట్టగలవు."

అయితే, అయన అంతమాత్రం ఎందుకు ఆలచుకోగూడదు?" "మ్రొక్కిన వరమిగాని వేల్పు".

"వేదోద్ధత పవిత్ర భారతభువి" ని రక్షించాలని కోరుతూనే, "అజ్ఞత క్రమమ్ము కొన్ని యుగమందు మనిషులు దేవగోట్టు లై యజ్ఞములం బొనర్చిరి!" అని జ్ఞానవంతుడుగా పాడ్యాలు.

తన దేశమున కలుషిత పర్జాభిమానము' 'ఆకాశవాణి ... కథాగానము,' 'దవుర్జన్య భావము,' 'ప్రభుత యంత్రాంగ శక్తి', 'చిల్లర మల్లర శాసనాలు' పాడుచూపరాదని కవి ఆశయం.

"పాపము నచ్చిపోయి మునిభాస్కరు డైన మహాత్మాగాంధి నేడే పరలోకమందు వసియించునొ?" అని, "దుష్ట విధాన కార్యముల్ మాపీ నిజాయితీ కరపి మల్పు" మని కవి భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నారు. "జాతిని విశ్వాస పథాన నడ్పు గుణునిన్ దేవా ప్రసాదింపవే" అని ఒక మహాపురుషుని అవతారానికి స్వాగతం పలుకుతున్నారు.

ఈ రచనలో ఒక స్పష్టమైన దృక్పథం కంటె, నేటి వాస్తవిక జీవితంలోని లోటుపాట్ల మీద ఆస్పష్టమైన తిరుగుబాటు స్పష్టంగా కనిపిస్తుంది.

— ప్రయాగ

ఉపాధ్యాయుల పాత్ర

(6 వ పేజీ తరువాయి)

కోల్పోక, నిబ్బరముగా ఉండాలి. స్మితచిత్తముతో స్థిత ప్రజ్ఞతో మెలుగుతూ పరిస్థితి అదుపు తప్పకుండా చూచుకోవాలి. అంతా ప్రశాంతంగా సమీక్షించుకుంటూ సమయ స్ఫూర్తితో కార్య చతురతతో వర్తిస్తూ సహోధ్యాయులతోను, విద్యార్థులతోను, వారి తలిదండ్రులతోను, స్థానిక ప్రముఖులతోను, సమాలోచనల సాగిస్తూ వారేవైనా ప్రతిపాదనలు, సూచనలు చేస్తే వాటితో సమంజసమై తనవేవో కానివేవో శ్రద్ధగాను, జాగ్రత్తగాను, ఎరిశీలించి, వోర్పుతోను, సహనముతోను, వారి కాయా ఎషయాల వివరించి నచ్చచెప్పాలి. సమంజసము తనవాటిని మన్నించి వీలయినంత వరకు ఆచరించేందుకు పూనుకోవాలి. ఇందు వల్ల అతని చుట్టూ సద్భావ వాతావరణము నెలకొంటుంది. అతని ఔన్నత్యపు ప్రతిష్ఠ అపూర్వంగా పెరుగుతవి. విద్యార్థులు వినయ విధేయతలతోను, తలిదండ్రులు గౌరవ విశ్వాసాలతను, పౌరులు ఆదరాభిమానాలతను, చూస్తారు. అతని కెటువంటి అవరోధాలు ఉండవు.

అవ్యవస్థితముగా ఉన్న ప్రస్తుత విద్యారంగ స్థితి చూస్తుంటే పూర్వపు ఉత్తమోపాధ్యాయులుగాను, ప్రముఖకులపతులుగాను విశ్వ విఖ్యాతి గాంచిన సర్వే. ఆర్. వేంకటరత్నం నాయుడు, ఎస్. సి. ఆర్. రెడ్డి, డాక్టర్.ఎస్.రాధాకృష్ణన్, డాక్టరు వేమూరి రామకృష్ణరావు, డాక్టర్ వి. ఎస్ కృష్ణ లాంటి మహా మేధావులు కూడా ఊహా ఉయిలే వెన్నుకొని రాగలరా అనే సందేహం కలుగుతున్నది. ఇంక సాధారణోపాధ్యాయుల సంగతి చెప్పడం అనవసరం. అయినా ఎన్నో నినాదాగని, నిస్పృహగాని చెందకూడదు. పురుష ప్రయత్న మన్నదే ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది. సదాచారవంతుడై, సాధుమార్గ వర్తకుడై, స్వధర్మ నిర్వహణంలో శ్రద్ధాసక్తులు కలిగి, అనిధరా వ్రత చర్యగా పాటించే ఉపాధ్యాయునికి ఎప్పుడూ అపజయ ముండదు. ఎటువంటి ప్రతికూల శక్తులనైనా అతడు విజయవంతంగా ఎదుర్కొంటూభావిపౌరులు కాబోయే యువకులను, నీతి నియమ వంతులుగా మలిచేవారుగా తీర్చిదిద్దులా ఉత్తమోపాధ్యాయుడుగా ప్రకాశించగలడు. శాంత్యభ్యుదయములు ఆదర్శములు గాగల సవ సమాజమును నిర్మించగల సమర్థ శిల్పాచార్యుడు కాగలడు.

వాస్తవంగా చూస్తే భవిష్య త్పౌరస్వామ్యమునకు సారథ్యం వహించే యువతరానికి పురోహితుడు ఉపాధ్యాయుడే. అతనిది పవిష్ట స్థానము. భూపతి పీటము. అత్యంత పూజనీయమైన తన ఆచార్య సువర్ణ సింహాసనము కుదురుగాను, స్థిరముగను పోషించుకొనగల శక్తి అతనికే ఉన్నది. శ్రేయస్కరం మయిన స్వధర్మమును విడనాడక, సర్వసమర్థంగా నిర్వహించుకుంటూ భయాపాహాలైన పరధర్మముల వంక కన్నెత్తి అయినా చూడకుండా తనను, తన వదనిని, తన విద్యాలయములను, తనవిద్యార్థులను ప్రేమించి, తదభివృద్ధి క్షేమముల కోసము నిరంతరము నిర్విరామముగా అతడు కృషిచేస్తూనే ఉండాలి. అలా అయితేనే అతడు పిడియుడు గాడు. అజేయుడు గాడు. "ఆచార్య దేవోభవ" అన్నవాక్యము కూడా సార్థకము కాగలదు.

ఎస్టైలా అందచేసే మూడు సాటిలేని బ్యాటరీలు

సాటిలేని విలువ! సాటిలేని శక్తి! సాటిలేని లాభము!

మీరు ఏ ఎస్టైలా బ్యాటరీని కొన్నా—మీరు మంచి దానినే ఎన్నుకొన్నారు!

కాగితపు కవరుగల బ్యాటరీలు: ప్లాస్టిక్ పై భాగము కలవి. 'లీక్-ప్రూఫ్'గా మీకు కావలసిన శక్తిని గ్యారంటీగా యిస్తాయి.

లోహపు కవరుగల బ్యాటరీలు: లోహపు కవరుగల బ్యాటరీలలో అతుకులు మైనవి. 'లీక్-ప్రూఫ్'! ఎంతో శక్తి యిమిడ్చి పెట్టబడినవి.

పాలిథిలిన్ కవరుగల బ్యాటరీలు: పాలిథిలిన్ కవరుగల బ్యాటరీలు 'లీక్-గార్డ్'. గరిష్ఠ శక్తిని యిచ్చేలా డిజైనుచేయబడినవి.

డై బ్యాటరీల తయారులో మార్గ దర్శకులైన మరియు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఫ్రాన్సు దేశపు కంపెనీ అగు తాపేల్ లె క్రాంప్ సహకారముతో ఎస్టైలా బ్యాటరీలు తయారుచేయబడుతున్నాయి. బ్యాటరీలలో అత్యుత్తమమైన వాటిని అందజేస్తూ ఉంటుందని మీరు ఎస్టైలాను నమ్ముకొనవచ్చును.

ఎస్టైలా బ్యాటరీలు

అధిక శక్తి అధిక ఉపయుక్తం

ఎస్టైలా బ్యాటరీస్ లిమిటెడ్, బొంబాయి 19.

గ్రహస్థితి

గ్రహస్థితి: శని మేషంలో, కేతువు—సింహంలో గురువు — తులలో — బుధుడు—ధనుస్సులో — రవి, శుక్రులు —మకరంలో —రాహువు — కుంభంలో కుజుడు — మీనంలో — చంద్రుడు — సింహ, కన్య, తుల, వృశ్చిక రాసులలో.

ఈ వారము పేరుకలగవచ్చు, మనావి ధరిలు సామాన్యంగానే ఉంటవి.

మేషం

[అశ్విని, భరణి, కృత్తిక 1 పా.]

ఈ వారము గురు, రవి, రాహువులు, అనుకూలురు. శుభాదిక్యతల వరితాలుంటవి. లగ్నమందు చీనశని, ఆశ్వినీ నక్షత్ర జాతకులకు కొంచం ఆరోగ్యాలుంటవి. మీరు తల పెట్టిన కార్యక్రమాలు ప్రయత్నాలు, ప్రయాణాలు విరామంగా సాగిపోవు. కాని, ప్రయాణాలయందు జాగ్రత్తల పునరమములుంటవి. మీ ధైర్య సాహసాలు సంఘంలో బాగా ప్రకటమవుతవి. వృత్తి,ఉద్యోగాలు బాగా అనుకూలిస్తవి. ఆదాయాలు బాగుంటవి. సాంఘిక, రాజకీయాల్లో మంచి పేరు, గౌరవాలు లభిస్తవి. కుటుంబ సుఖ సంతోషములతో పోటుగా కాలక్షేపం చేయుగలరు. స్త్రీకుటుంబ లాభిస్తుంది. కర్షకులకు బాగుంటుంది. విద్యార్థులకు విజయాలు ప్రాప్తిస్తవి.

వృషభం

[కృత్తిక 2,3,4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.]

ఈ వారము బుధ, శుక్ర, కుజులు అనుకూలురు. మీరు గమ్మ కొంచం పోరుతో గడుపుంచి పడినట్లయితే మీకు ప్రత్యేకంగా జరిగే ఇబ్బందులేవీ ఉండవు. శత్రువులు, మీ పేరు ప్రతిష్ఠలు కలుషితం చేయాలనుకున్నా మీ కీర్తి పెరుగుతుందేగాని ఏమీ అగ్గదు. మీ వృత్తి ఉద్యోగాల్లో ఆర్థిక పరిస్థితులు బాగానే ఉంటవి. ప్రయాణాలలోనూ ప్రవరంగాలలోనూ మెలకువ చాలా అవసరం. ఆదేశాలు ఏవీ పలుగురిలో తేలక పడకండి. ఆర్థిక ఇబ్బందులుండినప్పటికీ కూడా సర్దుబాటవుతవి. స్త్రీకుటుంబ లాభిస్తుంది. కర్షకులకు ఆర్థికపరిస్థితులు బాగుంటవి. విద్యార్థులకు జయాలుంటవి.

మిథునం

[మృగశిర, 3, 4, పా, ఆరుద్ర, పునర్వసు, 1, 2, 3].

ఈ వారము గురు, శుక్ర, కేతు, శనులు అనుకూలురు. ఈ వారం నుండి మీ శత్రువులు మీకు లొంగి మీకు మిత్రులవుతారు. లోగడ రాకీయాల్లోనూ జరుగని వ్యవహారాలు ఈ వారంలో పరిష్కారమయి సంతృప్తి కలిగించగలరు. దైవం మీ యందున్నారు. ఆస్తి విషయాలలోనూ రక్షణ వున్నంటాయి. మీ రనుకున్న పనులన్నియు సకాలంలో నిరాటంకంగా నెరవేరుతాయి. కళా, సాహిత్యరంగాలలో మీ పేరు ప్రతిష్ఠలు బాగా రాణిస్తవి. మీ ధైర్య ఉత్సాహాలు మిమ్ములను నలుగురిలో గౌరవం పొందించగలవు. భూ గృహ లాభము లున్నవి. వ్యాపార,ఉద్యోగాల్లో ఆదాయాలు బాగుంటవి. స్త్రీకుటుంబ లాభిస్తుంది. కర్షకులకు ఆదాయం బాగా వస్తుంది. విద్యార్థులకు జయాలు పొందగలరు.

తారాబలం-చంద్రబలం

25—1—1970 మొదలు 31—1—1970 వరకు

కర్కాటకం

[పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష]

ఈ వారము బుధ, శనులు మాత్రం అనుకూలురు. మీ కుటుంబమునకు సంబంధించి ఆర్థికవిషయాలకొంత అశాంతి కలిగిస్తవి. మీరు ఇతరులతో ప్రసంగించేటప్పుడు, తొందరపాటువల్ల తగాయిదాలు వచ్చే సూచనలున్నవి. జాగ్రత్తగా ప్రసంగించటం మంచిది. కుటుంబఖర్చులు, బాగా పెరుగుతవి. బంధాలు విరోధంగా పుట్టుకగలవు. ఆరోగ్యంలో ఆకస్మికంగా మార్పులు జరుగవచ్చు. ప్రయాణాలయందు జాగ్రత్త అవసరం. వ్యాపార ఉద్యోగాల్లో ఉండువారు అధికార్లతో కొంచెం జాగ్రత్తగా వ్యవహరించటం మంచిది. కొంత కాలం పోర్బపట్టండి. స్త్రీకుటుంబ లాభిచదు. కర్షకులకు సామాన్యంగా ఉంటుంది. విద్యార్థులకు సామాన్యం.

సింహం

[మఘ, పుబ్బ, ఉత్తర 1 పా]

ఈ వారము రవిమాత్రం అనుకూలము. మీ రాశి అధిపతి రవి అనుకూలం ఉగుటచేత అన్నివిధాల జాగరూకతను సూచిస్తుంది. ఆరోగ్య ఆర్థిక కుటుంబ విషయాల్లో పరిస్థితి క్లిష్టస్థితి ఉండినవా దైవానుగ్రహము వలన మీ ధైర్య సాహసాలవలనతేలికగా బయటపడగలరు. కుటుంబ ఆరోగ్యవిషయాలు కొంచెం శ్రద్ధ వుంచండి. వ్యాపార ఉద్యోగాల్లో ఉండేవారు, కొంచెం జాగ్రత్తగా ప్రవర్తించి వ్యవహరించుకొనటం ముఖ్యం. అదాయంమించి ఖర్చులుంటాయి. చేబదుళ్లకు చెతకాళ్ళు వుంటుంది. కొంచెం పోర్బపట్టి మీ పని మీరు సక్రమంగా నిర్వహించుకుంటూపడితే దైవం మిమ్ములను కాపాడుతూ వుంటాడు. ప్రయాణాలున్నా ప్రమత్తం నిరమించండి. స్త్రీకుటుంబ లాభిచదు. కర్షకులకు అంత మంచిగా ఉండదు. విద్యార్థులకు సామాన్యం.

కన్య

[ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా]

ఈ వారము గురు, బుధ, శుక్ర, రాహువులు అనుకూలురు. మీ పరిస్థితి ఆర్థికంగా కొంచెం అనుకూలంగా ఉండే కాలము. వృత్తి ఉద్యోగ వ్యవహారాల్లో ఎటువంటి పరిష్కారం వున్నా మీ పేరు ప్రతిష్ఠలు బాగా పెరుగుతవి. ఆర్థికవత్తిడులు, మిమ్ములనేమీ బాధించవు. రాజకీయరంగాల్లో వ్యవహరించేవారు కొంచెం మెలుకువతో వ్యవహరిస్తే జయాలు లభ్యమవుతాయి. వ్యాపార ఉద్యోగాల్లో ఉండే వారికి ఆదాయాలు బాగా లభ్యమవుతాయి. లాభ ప్రయాణాలుంటవి. కుటుంబసౌఖ్యం బాగుంటుంది. మీరుచేసే ప్రయత్నాలు బాగా ఫలించి మంచి ధైర్యం వస్తుంది. స్త్రీకుటుంబ లాభిస్తుంది. కర్షకులకు ఆర్థిక పరిస్థితులు బాగుంటవి. విద్యార్థులకు జయాలు పొందగలరు.

తుల

[చిత్త 3, 4, స్వాతి, విశాఖ, 1, 2, 3, పా]

ఈ వారము శుక్ర, కుజ, కేతువులు అను అనుకూలురు. మీ గ్రహస్థితి, మీకు శీఘ్ర ఆందోళన కలిగించి కొంత మనస్సును వేధిస్తుంది. పోర్బుతో గమనించి నట్లయితే మీకు ప్రత్యక్షంగా జరిగే ఇబ్బందులు ఏమీ ఉండవు. శత్రువులు మీ పేరు ప్రతిష్ఠలు కలుషితం చేయాలనుకున్నా మీకీర్తి పెరుగుతుందే కాని తగ్గదు. వృత్తి ఉద్యోగాలో పరిస్థితి సామాన్యంగానే ఉంటుంది. ఆదాయం మందగించటం కుటుంబ ఖర్చులు కొంత ఎక్కువ పెరగడం కుటుంబ అనారోగ్యాలు, కొంత అశాంతి ఉంటుంది. మీరాశి అధిపతి శుక్రుడు మీకు అనుకూలుడగుటచేత మిమ్ములను సదా రక్షిస్తాడు. ప్రయాణాదులయందు గాని ప్రమంగాల పట్లగాని తొందరలు ఎంత మాత్రం పనికిరావు. జాగ్రత్తలవసరం. భయాందోళన లుండిననూ ధైర్యం వహించండి. స్త్రీకుటుంబ లాభిస్తుంది. కర్షకులకు, సామాన్యంగా ఉంటుంది. విద్యార్థులకు సామాన్యం.

వృశ్చికం

[విశాఖ, 4 పా, అనూరాధ, జ్యేష్ఠ]

ఈ వారము బుధ, శుక్ర, శనులు, అనుకూలురు. మీకు అంతశ్శత్రువులున్నా, దైవ బలంవల్ల మీ జోలికి ఎవ్వరూ రాలేరు. మాతృస్థానాధి తి శని నీచస్థితిలో ఉన్నందున కొంత సుఖసౌఖ్యములకు లోప ముంటుంది. మాతృకకు అనారోగ్య లుంటవి. మీ ఆర్థిక వ్యవహార రంగాల్లోపరిస్థితులు బాగానే ఉంటవి. బుణదాతలు పత్తిదులు మాత్రం ఉండవు. మీ పేరు ప్రతిష్ఠలకు భంగ మెస్తుందనే భయంలేదు. ధైర్యంగ్గాఉంటే అన్నీ అవే పరిష్కారమవుతవి. కుటుంబంలో అనారోగ్యాలవట్ల కొంత ఆందోళన అశాంతి వుంటుంది. ఖర్చులు బాగా పెరుగుతవి. మిత్రులపట్ల జాగ్రత్తగా మాత్రం విమర్శించండి. స్త్రీకుటుంబ లాభిచదు. కర్షకులకు అంత మంచిగా ఉండదు. విద్యార్థులకు జయాలు పొందగలరు.

మకరం

[ఉత్తరాషాఢ, 2, 3, 4, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా]

ఈ వారము శుక్ర, కుజులు మాత్రం అనుకూలురు. గ్రహానుకూలత లోపించి నవుడు మానవ ప్రయత్నం ఎంతవరకు ఉపయోగ పడుతుందో తెలుసుకొనటానికి చక్కర్థంలో మీరాశి అధిపతి శని నీచపడి స్థంభించి నందునకుటుంబసమస్యలనానాటికిపెరిగికొంత అశాంతికి కారణమవుతుంది. కాని మీరాశి అధిపతిని గురుపు వీక్షించుటవలన, కొంతవరకు భయాందోళనలు తగ్గి మీకున్నిని రాటంకముగా కొంత శ్రమతో పరిశాలను అందుకొనగలరు. వృత్తి ఉద్యోగాల్లో అడుగడుగునా ఆటంకాలు ఉండినా క్రమంగా తొలగించుకొని మీకు సుఖం తగ్గినా మీ గమ్యస్థానానికి చేరుకొనుటకు మంచి అవకాశమున్నది. మీ తెలివితేటలనుబట్టి వాటిని ఉపయోగించుకొని ముందుకు సాగిపోవలసి వుంటుంది. ధైర్య సాహసాలతో గమ్యంచేరగలరు. వ్యాపార ఉద్యోగాల్లో ఉండేవారికి ఆదాయాలు సామాన్యంగానే ఉంటవి. స్త్రీకుటుంబ లాభిచదు. కర్షకులకు సామాన్యంగానే ఉంటుంది. విద్యార్థులకు సామాన్యం.

కుంభం

[ధనిష్ఠ, 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3, పా]

ఈ వారము గురు, బుధ, శుక్ర, శనులు అనుకూలురు. మీ సమస్యలు ఏమీఉన్నా పరిష్కరించటానికి అగమంతునివలె ప్రత్యక్షమయ్యే బంధు మిత్రులు తటస్థపడుతారు సమయానికి ఆదుకుని మీపనులు సక్రమంగా నిర్వహించి పెడతారు సంఘంలో కీర్తి ప్రతిష్ఠలుగా వ్యాపిస్తాయి. కళా సాహిత్య రంగాలలో మీరు బాగా వ